మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 30 జనవరి 2025 పేజీలు 8

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## - సొంత ఖర్చుతోనే స్టడీ మెటీరియల్ అందజేత - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుని నీ తలరాతను మార్చుకోవచ్చని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మండల విద్యాభివృద్ధి కమిటీ, మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య దొరుకుతుందని, ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేశామన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోలేదని ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టకుండా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారన్నారు .ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు పదివేలపైగా ఉపాధ్యాయులను నియమాకం చేసి విద్యా వ్యవస్థను గాడిలో పెట్టామన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి పునాది లాంటిదని, పదవ తరగతి విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా విద్యపైనే దృష్టి పెట్టి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్ మోజులో పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. సీఎం రేవంత్, తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఈ స్థాయిలో ఉన్నామన్నారు.మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని, అదేవిధంగా త్వరలోనే జూనియర్ కళాశాలకు సొంత భవనాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలంపై దృష్టి పెడతామన్నారు. నియోజకవర్గంలో విద్య పై ఆసక్తితోనే సొంత ఖర్చులతో అనుభవజ్ఞులైన వారిచే స్టడీ మెటీరియల్ తయారుచేసి సులువుగా ఎలాంటి ఒత్తిడి లేకుండా పది పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు ఈ స్టడీ మెటీరియల్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఇష్టంతో చదువుకుంటే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు సూచించారు. విద్యాభివృద్ధి కమిటీ మంచి కార్యక్రమాన్ని ఎంచుకుందని అలాగే మండలం విద్య శాఖ ను ఆయన అభినందించారు.అ ంతకుముందు సైకాలజిస్ట్ వంగిపురం శ్రీనాథ్ చారి మాట్లాడుతూ ఒత్తిడితో పరీక్షలు రాస్తే ఉత్తమ ఫలితాలు సాధించలేరని, ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను శ్రద్ధగా విని ఒత్తిడి లేకుండా పరీక్షలు రాస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు. చిన్నారుల నృత్య ప్రదర్శనను ఎమ్మెల్యే తిలకించి చిన్నారులను అభినందించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు స్టడీ మెటీరియల్ లోని అంశాలను విద్యార్థులతో చదివించారు ఎమ్మెల్యే జిఎంఆర్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ



కార్యక్రమంలో తహసిల్దారు ఎల్లన్న ,ఎంఈఓ మురళీకృష్ణ,విద్యాభివృద్ధి కమిటీ కన్వీనర్ ఎస్, సుధాకర్ రెడ్డి , జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసన్న రాణి, పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కథలప్ప, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, విద్య అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆయా ఉన్నత పాఠశాలల జిహెచ్ఎంలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎనిమల్ బర్త్ కేర్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కూచకుళ్ళ రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్







**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్‌కర్నూల్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రగతి నిధుల ద్వారా 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అనిమల్ బర్త్ కేర్ సెంటర్‌ను, నాగర్ కర్నూల్ స్థానిక శాసనసభ్యులు కూచకుళ్ళ రాజేష్ రెడ్డి, అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఎనిమల్ బర్త్ కేర్ సెంటర్లో వైద్య సేవలలో భాగంగా వీధి కుక్కలను పట్టుకుని జనన నియంత్రణ ఆపరేషన్లు, రేబిస్, పార్వోవైరస్, డిస్టెంపర్ వంటి వ్యాధుల నిరోధక టీకాలు, ఆరోగ్య పరీక్షలు అందించనున్నట్లు, స్టెరిలైజేషన్ (నసబంధి) ఆపరేషన్ చేసి తిరిగి వాటిని వాటి సహజ జీవావరణంలో వదిలే విధానాన్ని అమలు చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఇది వీధి కుక్కల పెరుగుదల నియంత్రణతో పాటు వాటి ఆరోగ్యాన్ని మెరుగుపరిచేలా ఉంటుందని స్టెరిలైజేషన్ ప్రక్రియ ద్వారా కుక్కల సంఖ్యను నియంత్రించి, వీటి వల్ల ప్రజలకు కలిగే సమస్యలను తగ్గించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. ఆపరేషన్ పూర్తయిన కుక్కలను పూర్తిగా ఆరోగ్యంగా మారిన తర్వాత తిరిగి వాటి ప్రాంతాలకు వదిలేస్తారని, ప్రజలకు వీధి కుక్కల ప్రవర్తన, సంరక్షణ, మరియు వీటి జనన నియంత్రణ అవసరాన్ని వివరించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. నాగర్‌కర్నూల్ స్థానిక శాసనసభ్యులు కూచకుళ్ళ రాజేష్ రెడ్డి, మాట్లాడుతూ పట్టణ ప్రగతి నిధులను ఉపయోగించి వీధి కుక్కల సమస్యను సమర్థవంతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, వీధి కుక్కల పెరుగుదల నియంత్రణతో పాటు శునకాల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గ్రామాల నుండి వీధి కుక్కలను తీసుకువచ్చి స్టెరిలైజేషన్ నిర్వహించి, పూర్తిగా ఆరోగ్యంగా ఉన్న తర్వాత వాటిని తిరిగి విడిచిపెడతారని తెలిపారు. ఈ కేంద్రం ప్రారంభంతో వీధి కుక్కల నియంత్రణ, శునకాల ఆరోగ్య సంరక్షణ, సాధ్యమవుతుందని భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. స్థానిక సంస్థల సహకారంతో శునకాల సంరక్షణ,

మిగతా 2లో

# పొలాలను నాశనం కానివ్వం

- ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు
- పెద్ద ధన్వాడ,చుట్టూ పక్కల గ్రామాలకు అండగా ఉంటాం
- సీఎం దృష్టికి ఫ్యాక్టరీ సమస్య తీసుకు వెళ్తాం
- ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు





**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ నియోజకవర్గంలోని రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్న క్రమంలో దాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ధన్వాడ తో పాటు 12 గ్రామాలు రిలే నిరాహారదీక్షలు చేపట్టాయి.కాగా వారి దీక్షకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ,అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు పాల్గొని సంఘీభావం తెలిపారు. అలంపూర్ నియోజకవర్గ ములో వ్యవసాయ ఆధారిత కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని ఆర్డీఎస్ నీటిపై ఆధారపడి సేద్యమే జీవనాదారంగా జీవిస్తున్న రైతుల పోలాల మధ్య విష వాయువులు వెలువడే కంపెనీలు పెట్టి వారి ప్రాణాలను ఆపదలో పడేయొద్దని అన్నారు. ఈ ఫ్యాక్టరీ నిర్మించవద్దని గతంలోనే గడిచిన ఏడాది లోనే సీఎం రేవంత్ రెడ్డి కి వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు. ఇంకా ఫ్యాక్టరీ పనులు మొదలు కాకపోవటంతో

మిగతా 2లో

# రాళ్లు పాతుకోండి.... కమిషనర్‌తో మాట్లాడుతా...!

## - రియల్టర్లకు అధికార పార్టీ ఓ నేత హామీ..? - తొలగించిన ప్లాట్ల రాళ్ళను మళ్ళీ పాతిన వైనం



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని కుర్మిద్ద రోడ్డులో గల ఈద్గ వెనకాల హైవే రోడ్డుకు ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 736/2బి, 736/4 లో ఆరు ఎకరాల్లో కొందరు రియల్ వ్యాపారులు ఏర్పాటు చేసిన వెంచర్ లో గత 6 నెలల క్రితం అక్రమ వెంచర్ అని మున్సిపల్ అధికారులు గుర్తించి ప్లాట్ల రాళ్ళను తొలగించిన విషయం తెలిసిందే, అట్టి వెంచర్ లో గతంలో తొలగించిన ప్లాట్ల రాళ్లను వెంచర్ నిర్వాహకులు మళ్లీ

మిగతా 2లో

# జిల్లా పరిషత్ స్కూల్‌లో ఫుడ్ పాయిజాన్

## -ఎమ్మెల్యే స్వంత గ్రామంలో 20 మందికి అ స్వస్థత



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** ధన్వడా మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది దాదాపుగా 20 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు స్థానికుల సమాచారం ఇంత జరిగినా కూడా లోలోపల ఆస్పత్రికి తరలించనట్లు స్థానికులు గుస గుస లడుకుంటున్నారు ఎమ్మెల్యే సొంత గ్రామంలో జరగడం

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
గురువారం
30 జనవరి 2025

## ఎనిమల్ బర్త్ కేర్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

జనన నియంత్రణ కోసం మరిన్ని నిధులు కేటాయించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. వీధి కుక్కల సంఖ్య తగ్గించడంతో పాటు ప్రజలకు సురక్షితమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య శాఖ అధికారి జీవీ రమేష్ ,మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పొలాలను నాశనం కానివ్వం

(మొదటి పేజీ తరువాయి)

పనులను ఇప్పుడే నిలిపేసి ప్రజలకు సహకరించాలని అన్నారు. నిరసన చేస్తున్న వారికి అన్ని వేళలా అండగా ఉంటూ, వారి పోరాటం కు అన్ని విధాలా సహకారాలు అందిస్తామని అన్నారు. పారిశ్రామిక మంత్రి, ఇతర ఉన్నత అధికార్లను కలిసి ఫ్యాక్టరీ పనులు నిలిపేసేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు,మాజీ ప్రజాప్రతినిధులు ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రాళ్లు పాతుకోండి... కమిషనర్‌తో మాట్లాడుతా..!

(మొదటి పేజీ తరువాయి)

పాతే ప్రయత్నం చేశారు, గుర్తించిన మున్సిపల్ అధికారులు వెంచర్ వద్దకు వెళ్లి మళ్లీ ప్లాట్ల రాళ్ళను పాతితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వెంచర్ నిర్వాహ కులకు హెచ్చరించిన విషయం తెలిసిందే, కాగా అక్రమాలకు పాల్పడే రియల్ వ్యాపారులు ఇటీవల అధికార పార్టీ ఓ నేత వద్దకు వెళ్లి వెంచర్ లో ప్లాట్ల రాళ్ళను పాతుకుంటామని బేరం కుదుర్చుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి, కమిషనర్ తో మాట్లాడుతా రాళ్లు పాతుకొండి అని అధికార పార్టీ ఓ నేత హామీ ఇచ్చినట్లు సమాచారం, వెంచర్ నిర్వాహకులు గుట్టుచప్పుడు కాకుండా తొలగించిన ప్లాట్ల రాళ్ళను మళ్లీ పాతి "హ" అనిపించారు, ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్‌ను సూర్య ప్రతినిధి చరవానిలో సంప్రదించగా కమిషనర్ అందుబాటులోకి రాలేదు, అక్రమాలకు పాల్పడే రియల్ వ్యాపారులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా పరిషత్ స్కూల్‌లో ఫుడ్ పాయిజాన్

(మొదటి పేజీ తరువాయి)



చాలా బాధాకరంగా ఉంది అని పలు బి.ఆర్.ఎస్.నాయకులు ఇర్ఫాన్, కురువ నవీన్ ఆవేదన వ్యక్తం చేసారు ఈవిషయమై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వేరుశనగ రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి : కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** రైతులు తము పండించిన వేరుశనగ పంటను విక్రయించేందుకు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులకు మద్దతు ధర తదితర అంశాలపై మార్కెట్ కమిటీ చైర్మన్ల, మార్కెటింగ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లో తన ఛాంబర్ నుండి గూగుల్ మీట్ ద్వారా మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిల్లా మార్కెట్ శాఖ అధికారి, మార్కెట్ కమిటీ కార్యదర్శులతో వేరుశనగ పంట సేకరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వేరుశనగ పంటకు కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.6783 ధర అందేలా చూడాలన్నారు. రైతుల అవసరాలను గుర్తించి అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అధికారులు మరింత చురుగ్గా వ్యవహరిస్తూ ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వేరుశనగ సాగు విస్తీర్ణం ఎంత? ఇప్పటివరకు ఎంత మోతాదులో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి రైతులు తెచ్చారు? ఇంకెంత రావాల్సి ఉంది? అన్న అంశాలపై అధికారులు పూర్తి అవగాహనతో ఉండాలన్నారు.

## ఆలయాలను దర్శించుకున్న మాజీమంత్రి



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా వీరికి ఆలయ ప్రధాన చప్పుడు డిండిగల్ ఆనంద్ శర్మ ఆలయ ఈవో పురేందర్ కుమారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు మంత్రి చేశారు. ఆలయ ఈవో వారికి శాలువతో సన్మానించారు. అనంతరం ఆలయాల విశిష్టతల గురించి ఆలయ ప్రధాన అర్చకుడు మాజీ మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ తుంగభద్రా నది నుండి ఒక ఉస్కా ట్రాక్టర్ అక్రమంగా ఇస్కనూర్ తీసుకు వెళు తున్నాడంతో ఎలాంటి పర్మిషన్ లేకపోవడంతో అలంపూర్ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. అలంపూర్ ఎస్ఐ వెంకటస్వామి తెలిపిన వివరాల ప్రకారం కర్నూలు జిల్లాకు చెందిన ఈ తాండ్రపాడు గ్రామం కు సంబంధించిన వేస్తా మహేష్ తండ్రి మద్దిలేటి అనే వ్యక్తి ట్రాక్టర్ అలంపూర్ తుంగభద్రా నాది నుండి ఇలాంటి పర్మిషన్ లేకుండా ఇస్తాను అక్రమంగా తీసుకు వెళుతుండడంతో హిమాపురం దగ్గర మిగతా పెట్టిన అలంపూర్ పోలీసులు పట్టుకొని అలంపూర్ పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ర్యాలంపాడు యువ నాయకుల ఆధ్వర్యంలో ర్యాలంపాడు గ్రామ సమీపాన గట్టు పై ఉన్న శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి (తిరుమల రాయుడు) వారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరి కాయలు స్వామి వారికి సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి ఎల్లప్పుడూ అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ఎన్నో సేవలు చేయాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పిఎస్ఆర్ యువసేన తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించి ఆదుకోవాలి



**చారకొండ: మేజర్ న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న ఉద్యోగులకు మూడు నెలల నుంచి పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఉపాధి హామీ ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు బుధవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఉపాధిహామీ ఉద్యోగులు మాట్లాడుతూ ఉ సాధిమామీ పథకంలో పని చేస్తున్న తమకు కనీసం ప్రతి నెల వేతనాలు చెల్లించడం లేదని చాలిచాలని జీతాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. అనంతరం ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపీవో లక్ష్మయ్య, ఈసీ రవి, ఏసీవోలు అబ్దుల్ ఖాదర్, వెంకటేశ్వర్, టీఏలు యాదయ్య, ఎల్లయ్య, బీఎఫ్ టీ అల్లాజీ, ఎఫ్ఎలు రాధమ్మ, లక్ష్మయ్య, ఈదమయ్య, శ్రీనివాసులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పై పిల్లలకు అవగాహన కల్పించిన ఎస్సై జలంధర్ రెడ్డి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కె.గణేష్ కుమార్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా రూరల్ ఎస్సై పి.జలంధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విద్యార్థులకు రోడ్డుభద్రతా వారోత్సవాల సందర్భంగా విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలు, సైబర్ నేరాలు, విద్యార్థులు క్రమశిక్షణ, లక్ష్యపూరిత విద్య, చట్టపరమైన అంశాలు అనేకవిషయాల గురించి విద్యార్థులకు తమ ఉపన్యాసంలో వివరించారు, ఈ సందర్భంగా వనపర్తి జిల్లా చెలిమి సంస్థ అధ్యక్షుడు, ఆంగ్లోపాధ్యాయుడు రవి ఎస్సై పి.జలంధర్ రెడ్డిని శాలువా, పుష్పగుచ్ఛంతో విద్యార్థులు ఉపాధ్యాయులు సన్మానించడం జరిగింది, కానిస్టేబుల్స్ రాజు, రఫీ, అవినాష్ హాజరయ్యారు, ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాత తెలుగు పండిత్ బి.గిరిరాజాచారి వ్యవహరించారు, కార్యక్రమంలో వెంకటేశ్వర గుప్త సార్, వరదాచారి సార్, మేడం రుద్రమదేవి, మహమ్మద్ షఫీ సార్, పిడి శ్రీనివాసులు, స్వరూప, గోపాల్ పాల్గొన్నారు.

## గ్రామాలలో సీసీ కెమెరాలు అవసరం : ఎస్సై



**శ్రీరంగాపురం మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని బునాదిపురం గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటు గురించి అవగాహనా సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెబ్బేరు మండల ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ,గ్రామ పోలీస్ ఆఫీసర్ విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో సీసీ కెమెరాలు ఉండటం ద్వారా గ్రామంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉండదని, నేరాలపై సిసి కెమెరాల అవసరం గూర్చి గ్రామ ప్రజలకు పలు సూచనలు ఇస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సాగర్, గ్రామ మాజీ సర్పంచ్ రాముల యాదవ్,వనం మల్లేష్, ముఖ్య గ్రామ నాయకులు, ప్రజలు,యువకులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్ పట్టివేత..కేసు నమోదు : ఎస్సై ఆర్ శేఖర్





**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్,** మరికల్ మండలం రాకొండ గ్రామ శివారులోని ఊక చెట్టు వాగు నుంచి 5, ఇసుక ట్రాక్టర్లు 1, టిప్పర్ అక్రమంగా ఇసుక తరలిస్తుండగా లాల్ కోట చౌరస్తాలో పట్టుకున్నట్లు ఎస్సై ఆర్ శేఖర్ తెలిపారు. ట్రాక్టర్లు టిప్పర్ కు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి టిప్పర్, ట్రాక్టర్ల డ్రైవర్ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆర్ శేఖర్ తెలిపారు.

## ఇప్పటూర్‌లో ఉచిత వైద్య శిబిరం



**నవాబుపేట్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని ఇప్పటూర్ గ్రామంలో ''షేమ్ కార్పొరేషన్''ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సలహా సూచనలు ఇచ్చారు.ఈ వైద్య శిబిరంకు ముఖ్యఅతిథిగా మండల ఎంపీడీవో జయరాం నాయక్ హాజరై,షేమ్ కార్పొరేషన్ వారు నిర్వహిస్తున్న శిబిరాన్ని పరిశీలించారు.

## పారిశుద్ధ్యం పై అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవు
### - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్య పనులపై అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ అన్నారు. బుధవారం పట్టణం లోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు, పట్టణ పరిధిలో సానిటేషన్, చెత్త కలెక్షన్ పార్క్ ల నిర్వహణ టైం కి వర్కర్స్ అటెండెన్స్ తీసుకోవడం, ఎప్పటికప్పుడు డ్రైన్స్ క్లీన్ చెడయం వంటి వాటి పై జవాన్స్, డ్రైవర్స్ కి కమిషనర్ దిశ నిర్దేశం చేశారు, వార్డులలో వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు, ఫిబ్రవరి నెలలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రౌండ్ లెవెల్ సర్వే ఉన్నందున ప్రతి ఒక్కరు కష్టపడి పని చేసి మన మున్సిపాలిటీకి మంచి ర్యాంక్ తీసుకురావాలని సూచించారు, 1.100% డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ 2. కమర్షియల్ కలెక్షన్, డిఆర్సిసి నిర్వహణ చేయడం, ఎక్కడ చెత్త లేకుండా క్లీన్ చేయడం వంటి వాటి పై కమిషనర్ పలు సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ, పుర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## టీఎన్జిఓస్ నాగర్ కర్నూల్ యూనిట్ క్యాలెండరు ను ఆవిష్కరించిన మ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :**జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టీఎన్జీవోస్ నాగర్ కర్నూల్ యూనిట్ క్యాలెండరు ను శాసనసభ్యులు డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బావండ్ల వెంకటేష్, కార్యదర్శి ఆర్ లక్ష్మన్, కోశాధికారి %వీస%. షర్ఫుద్దిన్, యూనిట్ అధ్యక్షులు నసీరోద్దన్, కార్యదర్శి మలిపెద్ది సురేష్ కుమార్ , కోశాధికారి యాదగిరి, జిల్లానాయకులు ఆర్ శ్రీనివాస్, చెన్నకేశవులు, స్కైలాబ్ , సరిత, లక్ష్మికుమారి,మరియు కార్యవర్గ సభ్యులు, సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## విద్యార్థుల పట్ల అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవు : తహసిల్దార్ ఇబ్రహీం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యార్థుల పట్ల అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని తహసిల్దార్ ఇబ్రహీం తెలిపారు. బుధవారం పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, కళాశాల హాస్టల్ ను తహసిల్దార్ స్పెషల్ ఆఫీసర్ గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని వంటశాలను, స్టోర్ రూమును పరిశీలించారు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలు సూచనలు చేశారు, వసతులు ఎలా ఉన్నాయి, నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అనే విషయంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని లేనియెడల కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు, ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలపై టియుటిఎఫ్ నిరంతర పోరాటం
### - టియుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శైలం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ సమస్యలపై టి యు టి ఎఫ్ నిరంతరం రాజిలేని పోరాటం చేస్తుందని టి యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు శైలం ప్రధాన కార్యదర్శి నేరేడు రవీందర్ పేర్కొన్నారు. బుధవారం కల్వకుర్తి ఎటి ఓ విజయ్ కుమార్, ఏస్టిఓ రమాదేవిలకు టియుటిఎఫ్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను డైరీని అందజేశారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని వారు పేర్కొన్నారు. తరగతి గదిలో, దేశ,విద్యార్థుల భవితవ్యాన్ని రూపొందించడంలో ఉపాధ్యాయుల శ్రమ వినలేనిదని వారన్నారు. 2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వారు ప్రభుత్వ అధికారులకు, ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. టీయుటిఎఫ్ ద్వారా రూపొందించిన క్యాలెండర్ డైరీ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అధికారులు సంబంధించిన సమాచారం అట్లాగానే ఉపాధ్యాయ విధులు అధికారాలు సర్వీస్ రూల్స్ తదితర సంబంధించిన అన్ని విషయాలను సంపూర్ణంగా పొందుపరచడం జరిగిందని వారు పేర్కొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో మళ్లీ మొదలైన ఆకలి కేకలు

- ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను నిలువున మోసం చేసిన రేవంత్
- నేడు గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పణ
- టిఆర్ఎస్ మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ మాజీ రైతు సమితి మండల అధ్యక్షులు నెలికంటి మహేశ్వర్ రెడ్డి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** గతంలో ఇందిరమ్మ రాజ్యంలో రైతులు ఆకలి కేకలు వినిపించాలని పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో మాజీ సీఎం కేసీఆర్ రైతును రాజులు చేసే దిశగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని 100 అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం మళ్లీ ఇందిరమ్మ రాజ్యాన్ని తలపిస్తున్నాయని రైతుల ఆకలి కేకలు వినబడుతున్నాయని మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ రైతు సమితి మండలాధ్యక్షులు నెలికంటి మహేశ్వర్ రెడ్డిలు ఘాటుగా విమర్శించారు బుధవారం మండల కేంద్రంలోని మహేశ్వర్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల పేరుతో తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేసి గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం ఏ ఒక్క హామీ ని నిలబెట్టుకోలేకపోయిందని విమర్శించారు మూడు విడుదలుగా రైతుబంధు రైతులకు ఇవ్వలేదని జనవరి 26 కు ప్రతి రైతుకు రైతు భరోసా ఇస్తామని ప్రజల బాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం అతి చిన్న జనాభా కలిగిన అల్లిపూర్కు ఫైలేట్ ప్రాజెక్టు కింద రైతు భరోసా ఇచ్చి మార్చి 31 వరకు రైతు భరోసా ఇస్తామని తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన పూటకో మాట చెబుతూ కాలం నిలదీస్తున్నారని విమర్శించారు ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేకపోయిందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ తీర్పు నిరసనగా నేడు గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి డిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సీర్నం బాలస్వామి శేకర్ రావు అల్లోజి జగదీశ్వర్ రెడ్డి శ్రీను మాజీ సర్పంచ్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం పేరుతో దండుకున్న అధికారులను సస్పెండ్ చేయాలి

- జిల్లాలో మిల్లులకు అర్హత ఉన్నా.. తప్పుడు సమాచారంతో పక్క జిల్లాలకు ధాన్యం
- అన్ని ఆధారాలు ఉన్నాయి.. ఏం ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి మేజర్న్యూస్:** జిల్లాలో ధాన్యం పేరుతో కోట్ల రూపాయలు దండుకున్న డిఎస్ఓ కాశీ విశ్వనాథ్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. రాచాల మాట్లాడుతూ కాశీ విశ్వనాథ్ వనపర్తి డీఎస్ఓ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచే అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, జిల్లాలో దాదాపు 40 మిల్లులకు అర్హత ఉన్నా.. తప్పుడు సమాచారంతో పక్క జిల్లాలకు ధాన్యం కేటాయించి తన కార్యాలయంలో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి బంధువుల అకౌంట్ లోకి డబ్బులు వేయించుకున్నారని ఆరోపించారు.పక్క జిల్లా మిల్లులకు కేటాయింపులు చేసినందుకు బస్తాకు రూ. 5 దండుకున్నారని, కొన్ని మిల్లుల నుంచి ఏక మొత్తంగా రూ. 50 వేల నుంచి రూ. లక్ష వరకు లంచాలు తీసుకున్నారన్నారు. పాత డీఎం ఇర్ఫాన్ మరియు డిప్యూటేషన్ మీద వెళ్లిన కాశీ విశ్వనాథ్ తోడు దొంగల్లా దోపిడీ చేసి పీవీ పేరుతో వసూళ్లకు పాల్పడి...ఆపై వాటాలేసుకున్నారని మండిపడ్డారు. విద్యుత్ కనెక్షన్ లేకున్నా, కెపాసిటీకి మించి కొన్ని మిల్లులకు కేటాయింపులు చేశారని, డబ్బులు ఇచ్చిన వారికి సన్నధాన్యం, ఇవ్వనివారికి దొడ్డు రకాలు కేటాయింపులు చేశారని, వీటిపై విచారణ జరపాలని కోరారు.అధికారులు చేసిన నిర్వాకం వల్ల ఉపాధి కోసం మిల్లులు పెట్టుకున్న 40 మందితో పాటు వాటిలో పనిచేసే కార్మికులు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని అవేదన వ్యక్తం చేశారు.కాశీవిశ్వనాథ్ ప్రస్తుతం సివిల్ సప్లై కమిషనర్ కార్యాలయంలోడిప్యూటేషన్ పై పమిచేస్తున్నారన్నారు. అధికారులఅవినీతికి సంబంధించిన అన్ని ఆధారాలు తమ దగ్గర ఉన్నాయని, ఏఒక్కరినీ వదిలిపెట్టే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. నాయకులు వివి గౌడ్ సంపత్ కుమార్, గాలిగల్ల సాయిబాబా, మహేందర్ నాయుడు, బత్తుల జితేందర్ గౌడ్, రమేష్ సాగర్, తిరుపతయ్య గౌడ్, దేవర శివ, గౌతమ్ శంకర్, మేఘనాథ్ గౌడ్ పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఇ ఏడిని కలిసిన అన్నా సాగర్ గ్రామస్థులు



**దామరగిద్ద మేజర్ న్యూస్:** పీఎం విశ్వకర్మ యోజన పథకం సమస్యలపై బుధవారం హైదరాబాదులోని ఏం ఎస్ ఏం ఇ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు ను అన్నా సాగర్ గ్రామస్థులు కలిసి వినతి పత్రం అందజేశారు. పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద దరఖాస్తు చేసుకున్న తర్వాత ట్రెయింగా సర్టిఫికేట్ లు పొంది రెండు నెలలు కావస్తున్నా ఇంత వరకు అధికారులనుండి స్పందన లేదని జిల్లాలో ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుచేసే విధంగా జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరడం జరిగింది. జిల్లా లో ఇంక చాలా మంది దరఖాస్తు దారులకు ఇంక ట్రేయింగ్ సర్టిఫికెట్ లు అందలేదని జిల్లా కు పీఎం విశ్వకర్మ యోజన పథకనికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో మోహన్ రాజ్ , వెంకటప్ప , నర్సింలు, రమేష్, నరేష్, మధు, శ్రీనివాస్, కుమ్మరి నరేష్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ హాస్టల్లో విద్యార్థిని తలపై ఉడిపడ్డ ఇనుప రాడ్





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని ఎస్సీ కులాల వసతిగృహంలో ఉంటే ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న నందిని చదువుకుంటున్న సమయంలో తలపై వసతిగృహం పై నుండి వాటర్ పైప్ లైన్ ఇనుప రాడ్ వూడిపడి తలకు బలమైన గాయం అయిన సంఘటన మంగళవారం ఉదయం ఎస్సీ వసతిగృహంలో చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో కాకృత్యాలు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ముఖం కడుగుతుండగా భవనం పై నుండి వాటర్ పైప్ ఉన్నట్టుండి తలపై ఊడిపడి బలమైన గాయం అయిందని, పెద్ద ఎత్తున రక్తం వచ్చిందని, విషయం తెలుసుకున్న వసతి గృహ అధికారులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స చేసి తలకు 15 కుట్లు వేసినట్లు వైద్యం తెలిపారు రార్డును కోతులు కదిలించాయో లేక ఆ రాడును గోడకు భద్రత చేయకపోవడం వలన వాటర్ పైప్ లైన్ తాత్కాలిక మరమ్మత్తులు చేయకపోవడంతోనే తలపై పడిందని విద్యార్థిని తెలిపింది. ఆ సమయంలో వార్డెన్ ఎల్లమ్మ అందుబాటులో లేకపోవడంతో సహస్ర విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు. చికిత్స కోసం సిటీ స్కానింగ్ అందుబాటులో లేకపోవడంతో విద్యార్థినిని ఆలస్యం చేయకుండా జిల్లా కేంద్రానికి తరలించి స్కానింగ్ చేయించాలని, అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సూచించడంతో విద్యార్థినిని వార్డెన్ నాగర్కర్నూల్ జిల్లా కేంద్రానికి తరలించారు. ఆ విద్యార్థిని పరిస్థితి ప్రస్తుతానికి నిలకడనే ఉంది అని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

## బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం - జాతీయ మాల ఐక్యవేదిక ఉద్యోగుల సంఘం

**పాలమూరు మేజర్న్యూస్:** గద్దర్ అవార్డు పట్ల కేంద్రమంత్రి కిషన్రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని జాతీయ మాల ఐక్యవేదిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూమర్ల నిరంజన్, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండి రమాకాంత్ పవన్ కుమార్, కోశాధికారి ఆంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నత మైన వ్యక్తులకు గాకుండా బీజేపీ పార్టీలో ఉన్న వ్యక్తులకు మాత్రమే అవార్డు ఇవ్వాలని బండి సంజయ్ అనుకోవడం సిగ్గు చేటు అని తెలిపారు. ప్రజల మనిషిగా, ప్రజా కవిగా, ప్రజా యుద్ధ నౌక గా గుర్తింపు పొందిన గద్దర్ను తక్కువ చేసి మాట్లాడితే సమాజం సహించదని పేర్కొన్నారు.బండి సంజయ్ వ్యాఖ్యలను జాతీయ మాలల ఐక్య వేదిక ఉద్యోగుల సంఘం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. ఎస్సీ,ఎస్టీలకే కాదు అణ గారిన వర్గాల ప్రజల మనిషి గద్దర్ అని కొనియాడారు.ప్రజల కోసం పాట పాడి,ప్రజలను తెలంగాణ ఉద్యమం వైపు నడిపించిన మహాను బావుడుకు పద్మభూషణ్ కాదు, భారతరత్న అవార్డు ఇవ్వాలని, అవార్డుల విలువ కేంద్ర మంత్రి బండి సంజయ్కు తెలియకపోవడం బాధాకరం అని తెలిపారు. పార్టీలకతీతంగా పనిచేసిన గద్దర్ ను అవమానించిన బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలని ప్రకటనలో డిమాండ్ చేశారు.

## కాట్రేవుపల్లి పాఠశాలకు స్టీల్ ప్లేట్లు వితరణ



**మక్తల్ మేజర్ న్యూస్** మండలం పరిధిలోని కాట్రేవుపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల లో విద్యార్థుల కోసం గ్రామానికి చెందిన స్వర్గీయ కిష్టారెడ్డి వారి సతీమణి కిష్టమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు జి.విజయ్ రెడ్డి వారి సతీమణి సంధ్యారాణి చెల్లెలు మహేశ్వరి పాఠశాలకు 200 స్టీల్ ప్లేట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం పేద విద్యార్థుల అభ్యున్నతికై వారి కుటుంబం సభ్యులు చేస్తున్న కృషి మరువలేనిదన్నారు స్వర్గీయ కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శివ కుమార్, రమేష్ ,ప్రవర్ధన్ రెడ్డి, రాజేష్ ,పూజిత,శ్రీకాంత్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## క్రీడల పోటీలను ప్రారంభించిన సత్యనారాయణ, చందు ముదిరాజ్



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని హిందూ నగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. క్రీడలను ఉద్దేశించి ఈ సందర్భంగా చందు సత్యనారాయణ ముదిరాజ్‌లు మాట్లాడుతూ యువతకు క్రీడల వల్ల శారీరకంగా మానసికంగా ఎంతో తోడ్పాటును అందిస్తామన్నారు. అంతేకాకుండా క్రీడల వల్ల మానసిక ప్రశాంతత కు ఎంతో ఉపయోగకరమన్నారు . ఈ కార్యక్రమంలో పిడుగు మొగులప్ప, కావలి వెంకటేష్ తోపాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

## పురస్కార గ్రహీతకు గ్రామస్తుల సన్మానం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కున్సిలో బుధవారం జ్యోతిష్య బ్రహ్మ పురస్కార గ్రహీత శ్రీకాంతచారీ అర్చకులను గ్రామస్తులు సన్మానించారు. శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ ప్రధాన అర్చకులుగా శ్రీకాంతచారీ సేవలను గుర్తించి ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం వారు జ్యోతిష్య బ్రహ్మ పురస్కార అవార్డు, ప్రశంస పత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో అవార్డు గ్రహీత శ్రీకాంతచారీ అర్చకులను గ్రామస్తులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జ్యోతిష్య,సాహిత్యంలో ప్రావీణ్యం పొంది పురస్కారం అందుకొని గుర్తింపు పొందడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆనంతరం అర్చకులను గ్రామస్తులు అభినందించారు. అవార్డు అర్చకులకు, రావడంతో పాటు గ్రామానికి ఎంతో గర్వకారణమని మరెన్నో ఉత్తమ పురస్కారాలు అర్చకులు అందుకోవాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలి అంగన్వాడి టీచర్ అలివేలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలి. అంగన్వాడి టీచర్ అలివేలు తెలిపారు. బుధవారం పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో పాటు విద్యను బోధిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు, ప్రతి ఒక్కరూ చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు చిన్నారులు ఉన్నారు

## ఫిబ్రవరి 4,5 తేదీలలో భద్రాచలంలో జరిగే పిడీ ఎస్ యు సభలు విజయవంతం చెయ్యండి

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 4,5 తేదీలలో భద్రాచలం పట్టణం లో జరిగే పిడియస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ నూ జయప్రదం చేయాలని పిడి ఎస్ యుమండల నాయకులు మహిపాల్ అన్నారు కనుకుర్తి హై స్కూల్ లో రాష్ట్ర కౌన్సిల్ కు సంబంధించిన వాల్ పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది. పిడిఎస్ యు మండల నాయకులు గణేష్,అనిత తో పాటు స్కూల్ కమిటీ నాయకులు అనూష, లోకేష్, బానుప్రకాష్ ప్రియాంక పాల్గొన్నారు.

## కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి. డి.ఎస్.పి మొగులయ్య



**ధరూర్ మేజర్ న్యూస్:** గట్టు మండల పరిధిలోని చాగదోని గ్రామంలో కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి చదివితేనే మన భవిష్యత్తు బాగుంటుందని డీఎస్పీ మొగులయ్య అన్నారు గట్టు మండల పరిధిలోని చాగదోన గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల లోని మాజీ ఎంపీపీ విజయకుమార్ అద్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పదో తరగతికి పరీక్షకు సంబంధించిన మెటీరియల్స్ కార్యక్రమం బుధవారం నాడు ఏర్పాటుచేసిన సమావేశానికి జోగులాంబ గద్వాల జిల్లా డీఎస్పీ మొగులయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఆయనతోపాటు మోటివేషనల్ స్పీకర్ ఉరుకుందుశెట్టి గట్టు ఎస్సై కేటీ మల్లేష్ పాల్గొన్నారు అనంతరం డిఎస్పి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితేనే మనం బ్రతకగలమని ఆయన అన్నారు విద్య అనేది ఒక ప్రభుత్వ ఉద్యోగి కే కాదు భవిష్యత్తు ని నేర్పిస్తుంది ఆయన అన్నారు విద్యార్థులు నేటి బాలలే రేపటి పౌరులు అని ఆయన అన్నారు ప్రతి విద్యార్థి ఒక ప్లాన్ చేసుకొని ప్రతిరోజు ఒక టైం టేబుల్ చేసుకోవాలని ఆయన అన్నారు వచ్చిన అవకాశాన్ని స్వదియోగం చేసుకోవాలని అన్నారు ఇప్పుడు పదవ తరగతి పరీక్షలు 45 రోజులు మాత్రమే మనకు అవకాశంలే అందులోనే పది రోజులు మనం తీసేసుకుంటే 35 రోజులు మాత్రమే మిగులుతుంది ఒక్కొక్క సబ్జెక్టుకి ఐదు రోజులు సమయం ఉన్నది దాని ఒక రూపంగా ఏర్పాటు చేసుకొని మంచిగా చదువుకోవాలని ఆయన అన్నారు. అంతేకాకుండా ఇప్పుడున్న సమాజంలో ఆడపిల్లలకు 16 నుంచి 17 సంవత్సరాల కు సరికి చాలా చోట్ల మిస్సింగ్ కేసులు నమోదు అవుతున్నాయి అంతేకాకుండా 16 సంవత్సరాలు వయసుకు వచ్చేపాటికి ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేసి తల్లిదండ్రుల యొక్క బరువుని తీర్చుకోవాలని అనుకుంటున్నారు అలా కాకుండా వారిని మంచి చదివిస్తే వారు ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థులు మంచిగా చదివి ఉన్న స్థాయికి ఎదిగితేనే ఒక గ్రామం ఒక మండలం కాకుండా విద్యార్థి తల్లిదండ్రులు పాటు విద్యను బోధించే ఉపాధ్యాయులు కూడా ఎంతో మంచి పేరు సాధించిన వారు అయితారని ఆయన తెలియజేశారు కనుక మనం చదివే ప్రతి ఒక్కటి ఒక గోల్ పెట్టుకొని చదివితేనే అప్పుడే మనం గోల్స్ సాధించగలమని ఆయన అన్నారు కార్యక్రమంలోని గట్టు ఎస్సై కే.టీ.మల్లేష్ మాజీ సర్పంచులు శంకరన్న ఆంజనేయులు గౌడు పాఠశాల ప్రధాన తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి క్యాలెండర్ ఆవిష్కరణ



**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో రూపొందించిన 2025 ఏడాది వాల్ క్యాలెండర్ ను మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.రమేష్ ఏఐటియూసి నాయకులు కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. బుధవారం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ ఎం.రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యరంగంలో ప్రాణాలకు తెగించి పనిచేసేది పారిశుద్ధ్య కార్మికులే అని అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఆసుపత్రులు,మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య,సెక్యూరిటీ ఇతర కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలని కార్మికులకు సూచించారు. వృత్తి పరంగా ఎదురయ్యే సమస్యను దృష్టికి తీసుకొస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్,మెడికల్ కళాశాల బ్రాంచ్ యూనియన్ నాయకులు సాయి ప్రకాష్, శ్రీనివాస్, రవి కుమార్, శ్రీనివాస్,చిట్టమ్మ, అంజమ్మ, మంజుల,ఉషారాణి, నరసమ్మ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు



**మక్తల్ మేజర్‌న్యూస్ :** ఈనెల 26న హైదరాబాద్ అంబర్ పేటలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ టెన్నికాయిట్ ఛాంపియన్షిప్లో నారాయణపేట జిల్లా నుండి కోచ్ బి.గోపాలం ఆధ్వర్యంలో పాల్గొన్న ,పదిమంది బాలబాలికలు అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా మెలకువలను ప్రదర్శించి జాతీయస్థాయి జూనియర్స్ టెన్నికాయిట్ పోటీలకు మమ్మద్ పరహన్ మక్తల్ లిటిల్ ఏంజిల్స్ స్కూల్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.దీప బుధవారము విలేకరుల సమావేశంలో తెలిపారు. జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన మహమ్మద్ పరాహాన్ ను స్థానిక సీఐ జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బి.దీప బుధవారం తన కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభినందించారు. రాష్ట్రస్థాయిలో పాల్గొన్న బాలబాలికలకు కోచ్ బి.గోపాలం మెడల్స్ ,ప్రశంసా పత్రాలు అందజేశారు. జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన మహమ్మద్ పరాహాన్ ఈనెల 30 నుండి ఫిబ్రవరి 3 వరకు చెన్నైలో జరుగు జాతీయ స్థాయి పోటీలో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొంటారని బి. దీప తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు రమేష్ కుమార్, దామోదర్, స్వప్న, రాకేష్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం



**అలంపూర్ మేజర్ న్యూస్ :** మహిళలు ఎలాంటి వేదింపులకు గురైన వెంటనే షి టీమ్ నం 8712670312కు కాల్ చేసి సమచారం అందిస్తే వేధించే వారి భరతం పడతామని మరియు సమచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామనీ షి టీమ్ సభ్యులు పాఠశాల విద్యార్థినులకు తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు,ఆదేశాల మేరకు పోలీస్ షి టీమ్ బృందం ఆలంపూర్ పట్టణం లోని బాలికల ఉన్నత పాఠశాల నందు విద్యార్థినులకు షి టీం సేవల గురించి, వేదింపులకు గురై నప్పుడు షిటీంను సంప్రదించాల్సిన ఆవశ్యకత, విద్య ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా,షీ టీమ్ సభ్యులు మాట్లాడుతూ.. మహిళలు రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670312కు లేదా డయాల్ 100కు కాల్ చేయాలన్నారు. సమచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయాని తెలిపారు అలగే వేధింపుల రకాలు, షి టీం ను అప్రోచ్ అయ్యే విధానంను, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలియజేశారు విద్యా ఆవశ్యకత గురించి తెలియజేసి బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి, పోక్సో కేసుల నమోదు, శిక్షల గురించి వివరించారు. మహిళలు, బాలికలు సురక్షితంగా ఉండుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, షి టీమ్ సభ్యులు శేషన్న దివ్యవాణి, హన్మంతు, లోకేశ్వరీ మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధైర్యంగా ఉండండి -మండల అధ్యక్షులు మాడెమోని నరసింహులు



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** బుధవారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాడేమోని నరసింహులు అధ్యక్షతన జరిగిన మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ముందుగా ఇటీవల కాలంలో మరణించిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులకు మౌన శ్రద్ధాంజలి ఘటించారు.మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి సభఅధ్యక్షులు మాడేమోని నరసింహులు మాట్లాడుతూ,మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పుట్టినరోజు వచ్చేనెల3న పెద్ద ఎత్తున పార్టీ నాయకులు జన్మదిన వేడుకలు హాజరుకావాలని, లక్ష్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నందున విధిగా అందరూ రక్తదానం చేసి,లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని అన్నారు, పార్టీ అధికారంలో లేనందున మండలంలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడుద్దని, ప్రభుత్వం నిర్వహిస్తున్న పథకాలు పార్టీలకతీతంగా వచ్చే విధంగా మన కార్యకర్తలు చూడాలని,ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని,ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని,కేసులకు ఎవ్వరు భయపడొద్దని, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో మండలంలో తాముంటామని,గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని,వచ్చే స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని అన్నారు.మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ అధికారులు పార్టీలకతీతంగా పనిచేయాలని, తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పార్టీలకతీతంగా పనిచేశామని, ప్రభుత్వ అధికారులు అధికార పార్టీ కార్యకర్తలకే పనిచేస్తున్నారని,ఈ విధానం మార్చుకోవాలని అన్నారు. మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ యాదయ్య,మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,జడ్చర్ల మార్కెట్ మాజీ చైర్మన్ పిట్టల మురళి,మండల మాజీ ఎంపీపీలు అనంతయ్య,కర్రోల్ల శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్,మాజీ ఏఎంసీ చైర్మన్ పురుషోత్తం,జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘుపతి రెడ్డి,మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్,ముడా డైరెక్టర్ గండు చెన్నయ్య,మాజీ మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణయ్య,మాజీ వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి,మాజీ కో–ఆప్షన్ సభ్యులు ఎం.డి తాహేర్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్ నాయక్,పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, లోకిరేవు సత్యం, రుద్రారం కృష్ణయ్య గౌడ్, తీగలపల్లి చెన్నయ్య, సంజీవరెడ్డి, మాధవులు, కారుకొండ గోపాల్, రుద్రారం రవి, అమ్మపురం శ్రీకాంత్, ఫయాజ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు,బిఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2న పాలమూరులో వాణి శతకం ఆవిష్కరణ

**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ మహిళా సాహిత్య, సాంస్కృతిక సంస్థ ఐదో వార్షికోత్సవం సందర్భంగా వచ్చేనెల 2వ తేదీన జిల్లా కేంద్రంలోని భారత్ స్కౌట్స్, గైడ్స్ భవన్ లో సంస్థ అధ్యక్షురాలు రావూరి వనజ రచించిన 'వాణి శతకం' ఆవిష్కరణ, కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని సంస్థ అధ్యక్ష కార్యదర్శులు రావూరి వనజ, జి.శాంతారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వ అధ్యక్షులు'ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, విశిష్ట అతిథిగా ఆచార్య మసన చెన్నప్ప, గౌరవ అతిథులుగా జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, జిల్లా విశ్రాంత విద్యా శాఖాధికారి విజయ కుమార్ ప్రముఖ పద్యకవులు పొద్దుటూరి ఎల్లారెడ్డి, నలవోలు నరసింహారెడ్డి పాల్గొంటారని తెలిపారు. పుస్తక సమీక్షకులుగా ప్రముఖ కవయిత్రి చుక్కాయపల్లి శ్రీదేవి హాజరవుతారని, జిల్లాలోని కవులు, సాహితీవేత్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## జాన్ వెస్లీ నియామకం హర్షనీయం



**జడ్చర్ల మేజర్ న్యూస్:** సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా ఉమ్మడి పాలమూరు వాసి జాన్ వెస్లీని నియమించడం హర్షనీయమని సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య పేర్కొన్నారు. నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడుతూ తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేస్తూ ఎవరికి ఏ సమస్య వచ్చినా తనదైన శైలిలో పోరాటం చేస్తూ పాలమూరు ప్రజల గుండెల్లో నిలిచారని, ఎల్లవేళలా ఇదే పంథా కొనసాగిస్తూ ప్రజాక్షేత్రంలో ఉండాలని కోరారు.

## తాసిల్దార్ రాజా గణేష్‌కు ఘన సన్మానం



**కోయిలకొండ మేజర్ న్యూస్:** కోయిలకొండ మండల తాసిల్దార్ రాజా గణేష్ కు ఉత్తమ తాసిల్దార్ అవార్డు రావడం పట్ల మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి. శివారెడ్డి. ఏ రాజేందర్ రెడ్డి. సుభాన్ రెడ్డి. టి రాజేందర్ రెడ్డి. రఫీ. లు బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజా గణేష్ కు శాలువ పూలమాలలతో సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ నెల 26 గణతంత్ర దినోత్సవం నాడు జిల్లా కేంద్రంలోని పెరేడ్ గ్రౌండ్లో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి చేతుల మీదుగా ఉత్తమ తాసిల్దార్ అవార్డు తీసుకోవడం జరిగింది.

## విజయవంతమైన క్విజ్‌పోటీలు



**జడ్చర్ల మేజర్ న్యూస్:** బిగ్‌హెల్ప్ వారి అధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు కోడ్గల్ జెడ్పిహెచ్ ఎస్‌లో బుధవారం నిర్వహించిన జడ్చర్ల నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీలు విజయవంతం అయ్యాయి. మొత్తం 23 పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా ప్రథమ బహుమతి బాదేపల్లి ప్రభుత్వ బాలురవణత పాఠశాల విద్యార్థులు సొంతం చేసుకున్నారు. ఆలూరు జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు 2 వ బహుమతి లభించింది. ఆలూరు జడ్పీహెచ్‌ఎస్ చెందిన విద్యార్థులు శ్రవణ్ కుమార్. నవీన్. మనోజ్ కుమార్. నిస్సా. అవంతి. రక్షిత లను జిహెచ్‌ఎం యుగంధర్ తోపాటు ఉపాధ్యాయులు అహ్మద్ షరీఫ్, అబ్దుల్ అలీమ్, సుధాకర్ రెడ్డి, హరిహర నాథ్, సోమ్లు, సంధ్య, హైమావతి, మంజుల, నిర్మల అభినందించారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడిగా పాలాది రామ్మోహన్



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** ఆర్యవైశ్య మహాసభ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడిగా జడ్చర్లకు చెందిన పాలాది రామ్మోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జడ్చర్లలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో జిల్లా ఎన్నికల అధికారి అర్థం లక్ష్మయ్య ఆధ్వర్యంలో బుధవారం ఎన్నిక నిర్వహించారు. అదేవిధంగా జిల్లా ఆర్య వైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి గా మేడిశెట్టి రామకృష్ణ, అదనపు కార్యదర్శిగా కొండా చక్రధర్ గుప్త ఎన్నికయ్యారు. ఈ కారక్రమంలో రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి సాయికిశోర్ ,కొత్త మధు , దాచేపల్లి చంద్రయ్య , ఆలంపల్లి మనోహర్ , ముట్వూర్ రవీందర్, గుండా నరేష్ , ఆనంద్ రాజ్ , ఎలిశెట్టి మురళి కృష్ణ , చెన్నరపు దేవరాజ్ , కొప్పునూరి రాఘవ, చెన్నరపు అనంతయ్య పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందిచారు .

## ఎమ్మెల్యే ఫోర్జరీ సంతకం కేసులో 5 మందికి రిమండు : సిఐ శివ శంకర్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి నకిలీ లెటర్ ప్యాడ్ తయారుచేసి దానిమీద ఎమ్మెల్యే సంతకాన్ని ఫోర్జరీచేసి దాన్నిమరికల్లో గల కోటకొండ గురుకుల పాఠశాలలో వాచ్మెన్ అపాయింట్మెంట్ కొరకు వాడిన ఐదుగురు వ్యక్తుల అరెస్టు చేయడం జరిగిందనినర్వ మండలం పెద్దకడమూరుకు చెందిన సాకలి శైలేష్ అనే వ్యక్తి గతంలో బీసీ గురుకుల పాఠశాలలో 2017 నుండి 24 మార్చి వరకు అతిథి హిందీ అధ్యాపకుడిగా పని చేసినాడు అట్టి సమయంలో అతనికి గురుకులాలకు సంబంధించిన అధికారులతో కొంత సాన్నిహిత్యం ఏర్పడింది దాన్ని ఆసరాగా చేసుకున్న నిందితుడు అనేకమందికి గురుకులలో సీట్లు ఇప్పిస్తానని మరియు ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికేవాడు. ప్రస్తుతం మరికల్లో ఉన్న కోటకొండ బీసీ గురుకుల పాఠశాల వాచ్మెన్ పోస్ట్ గురించి పైరవీ చేస్తానని అక్కడే స్వీపర్గా పనిచేస్తున్న తన వరుసకు మరదలు అయ్యే జ్యోతి అప్పటికే వాచ్ ఉమెన్‌గా పనిచేస్తున్న సత్యమ్మకు తెలుపగా అందుకు ఇద్దరు కలిసి శైలేష్‌ను సంప్రదించగా అట్టి దానికి ఒప్పుకొన్న శైలేష్ పనిచేయడానికి లక్ష రూపాయలు అడిగి దీనికి ఎంఎల్ఏ నారాయణ పెట రికమండేషన్ లెటర్ కావాలి కానీ నేను ఆ యొక్క %శ్రీవ్వతీ% నకిలీది తయారు చేస్తా మరియు ఆమె యొక్క సంతకం కూడా నేనే ఫోర్జరీ చేస్తానని వారికి తెలిపి అందుకు వారు కూడా ఒప్పుకొనగా తర్వాత సత్తెమ్మ తనకు తెలిసిన వారి నుండి లక్ష రూపాయలు జ్యోతికి ఇవ్వగా జ్యోతి అట్టి దానిలో 15000 ఉంచుకొని మిగతా 85000 శైలేష్ కి ఇచ్చింది తర్వాత నారాయణపేటలో అరుణ్ అనే వ్యక్తి వద్ద అతనికి 5000 ఇచ్చి అతని జిరాక్స్ సెంటర్లో నారాయణపేట ఎమ్మెల్యే లెటర్‌ని ఎడిట్ చేసి జిరాక్స్ తీసుకొని దానిమీద ఎమ్మెల్యే సంతకాన్ని ఫోర్జరీ చేసి హైదరాబాదులోగల బిసి వెల్ఫేర్ కార్యాలయంలో అందజేసి అక్కడ నుండి మరికల్ ప్రిన్సిపాల్ అందేటట్లుగా చేసినాడు ఇట్టి విషయం ప్రిన్సిపాల్ ద్వారాగా ఎమ్మెల్యే ఆఫీస్‌కి తెలిపగా అట్టిది నకిలీగా గుర్తించిన ఎమ్మెల్యే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దానిపై విచారణ చేపట్టి ఈరోజు పైన పేర్కొన్న నిందితులైన శైలేష్, జ్యోతి, సత్తెమ్మ, రాందాస్ మరియు అరుణ్ లను నారాయణపేట ఎస్ఐ వెంకటేశ్వర్లు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని సిఐ శివ శంకర్ తెలిపారు

## డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మాగనూర్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రిష్ణ, మాగనూర్ మండలాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి చదివే విద్యార్థినీ విద్యార్థులకు పదవ తరగతి పాఠాలు సులభంగా అర్థమయ్యేలా 2డి 3డి యానిమేషన్స్ తో క్యూఆర్ కోడ్ కలిగిన స్టడి మెటీరియల్ ను విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవ తరగతి చదివే విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయని చదువుపై ఏకగ్రత పెట్టి చదవాలని జిల్లాలోని మక్తల్ నియోజకవర్గానికి మంచి పేరు తేవాలని. ఉత్తీర్ణశాతం పెరగాలని మీ తల్లిదండ్రులు గురువును చెప్పే విధంగా నడుచుకోవాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, జిల్లా విద్యాధికారి, స్థానిక యం ఈ ఓ లు, కాంగ్రెస్ పార్టీ నియోజకర్గ మండలాల అధ్యక్షులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గోన్నారు.

## కష్టపడి కాదు ఇష్టంతో చదవండి : జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్,** కస్తూర్బా పాఠశాల విద్యార్థినిలు కష్టపడి కాదు ఇష్టంతో చదవాలని జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను సాయంత్రం 10వ తరగతి ప్రత్యేక తరగతులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా విద్యార్థినిలను వ్యక్తిగతంగా తప్పులు లేకుండా ఎంతమంది చదవ గలుగుతున్నారని కేజీబీవీ యస్, ను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు పాఠ్యాంశాలు క్వాలిఫైడ్ ప్రిపరేషన్ జరిగే విధానాన్ని పూర్తిచేసిన సిలబస్ ను పర్యవేక్షించారు, పాఠశాల యొక్క మౌలిక వసతులపై ఆరాతీసి విద్యార్థుల యొక్క కరాటే శిక్షణలోని విన్యాసాలను తిలకించి సంతృప్తి చెందారు ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు భయపడకుండా దృఢకల్పంతో ఆత్మ విశ్వాసంతో కష్టపడి కాదు ఇష్టపడి చదవాలన్నారు అంతకుముందు మండల విద్యాధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ ,ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు 10 విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తీర్ణులై ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎంఈఓ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఏ యం ఓ దుంకుడు శ్రీనివాస్ కేజీబీవీ విద్యాలయం ఎస్ ఓ, హేమలత సిఆర్పి విజయసింహ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పెబ్బేర్‌లో ఘనంగా జాతీయ స్థాయి బండలాగు పోటీల ప్రారంభం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ (పెబ్బేరు) :** పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రతి సంవత్సరం వైభవంగా జరుపుకునే శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఉత్సవాల సందర్భంగా జాతీయ బండలాగుల పోటీలను పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బుధవారం జాతీయ బండలాగుడు పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ మున్సిపల్ చైర్మన్ కర్ణ శ్రీ సాయినాథ్ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, గౌని బిచ్చా రెడ్డి మరియు ముఖ్య నేతలు, మండల రైతు సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## జడ్చర్లలో జరిగే లక్ష డప్పులు-వేల గొంతుల సన్నాహక మహాప్రదర్శనకు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన విజయవంతనికై మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్న సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా సన్నాక సదస్సు జడ్చర్ల కు భారీగా బయలుదేరిన మిడ్జిల్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ శశిరేఖ బాలు , బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్, బి ఆర్ ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు బీమ్ రాజ్, మాజీ అధ్యక్షులు గణేష్ మాదిగ,డప్పు సంఘ మండల అధ్యక్షులు వంశీ, నాగరాజ్ క్రాంతి, అంజి,నాయకులు భాస్కర్,కృష్ణ, మహేష్ బాలు, లక్ష్మయ్య, బాల్లయ్య,అంజి, రాజు, చందు,నరేష్, శ్రీకాంత్ వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా కేంద్రానికి మందకృష్ణ మాదిగ రాక



**అచ్చంపేట మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నేడు డప్పుల,వెయ్యి గొంతుల మహా ప్రదర్శన సన్నాహక సమావేశాన్ని మందకృష్ణ మాదిగ విచ్చేయుచున్నా సందర్భంగా లక్ష డప్పుల 1000 గొంతులో మహాప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి మాదిగ, మాదిగ ఉపకులాల నాయకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం పిలుపుని చ్చారు. హైదరాబాద్ లో ఫిబ్రవరి 7న జరిగే ఎస్సీ వర్గీకరణ అమలు కోసం లక్ష డప్పుల, వెయ్యి గొంతుల కార్యక్రమానికి భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంద వెంకటయ్య, మాదిగ, కడం బుచ్చయ్య మాదిగ,శంకర్ మాదిగ,తాడం గోపాల్ మాదిగ,పుల్లగూర వెంకటయ్య మాదిగ,ఉల్పర,శ్రీరాములు,బుద్ధుల మల్లయ్య మాదిగ,కొంకి విజయ్ మాదిగ,అంతటి రామకృష్ణ మాదిగ,ముడి తిరుపతయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## మహాప్రదర్శనను విజయవంతం చేద్దాం

### - దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు కరిగళ్ళ సుదర్శన



**బిజినపల్లి మేజర్ న్యూస్:** లక్ష డప్పులు వెయ్యి గొంతులు మినీ మహా ప్రదర్శన జయప్రదం చేయాలని దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు కరిగిల్ల సుదర్శన్ కోరారు బుధ వారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ నేడుఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి రానున్న సందర్భంగా మాదిగ మాదిగ ఉపకులాలు డప్పు సంకన వేసుకొని ప్రతి గడప నుండి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకొని మందకృష్ణ మాదిగ కు సంఘీభావాన్ని తెలపాలని కోరారు . ఈనెల 30వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ,పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నారు కాబట్టి అదేవిధంగా జిల్లా కేంద్రంలో లక్ష డబ్బులు వెయ్యి గొంతులు మినీ కళా ప్రదర్శనకు మండలంలోని అన్ని గ్రామాల మాదిగలతోపాటు మాదిగ ఉపకులాల సోదరులు ప్రతి ఒక్కరూ డప్పులు చేత పట్టుకొని నాగర్ కర్నూల్ నడి బొడ్డున దద్దరిల్లె విధంగా ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. దళిత జర్నలిస్ట్ ఫోరం మండల అధ్యక్షులు బంగారయ్య, మండల ప్రధాన కార్యదర్శి మహేష్, నాయకులు నరసింహ, వెంకటేష్, మాసన్న, తదితరులున్నారు.

## అంబేడ్కర్ విగ్రహ ధ్వంసానికి నిరసన - హిందూ ఐక్య వేదిక సభ్యులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అమృత్ సర్‌లో రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని పట్టపగలే నడిరోడ్డు మధ్య ధ్వంసం చేయడాన్ని నారాయణపేట హిందూ ఐక్య వేదిక ఖండిస్తూ బుధవారం నిరసన తెలిపారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని హిందూ ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ రాంబాబు డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశం అని అలాంటి దేశ రాజ్యాంగాన్ని రచించిన శ్రీ అంబేద్కర్ విగ్రహాన్ని జాతి వ్యతిరేక శక్తులు ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.అమృత్ సర్ లో జరిగిన సంఘటనను నిరసిస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ అంబేద్కర్ యువ జన సంఘం, బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్,డాక్టర్లు,హిందూ ఐక్యవేదిక కార్యకర్తలు స్థానిక అంబేద్కర్ చౌరస్తా దగ్గర శ్రీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సెంటర్ చౌక్ లో నిరసన తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి ప్రవీణ్ కడుదాస్,ఉపాధ్యక్షులు కన్న శివకుమార్గౌరవ అధ్యక్షులు కేతన్ రఘు, నగర సంఘ్ చాలక్ మదన్ మోహన్ రెడ్డి, బజరంగ్దళ్ అధ్యక్షులు శ్రవణ్,నీరటి వెంకటేష్, డాక్టర్ ప్రసాద్ శెట్టి ,డాక్టర్ మధుసూదన్ రెడ్డి,డాక్టర్ బాలరాజ్,సందీప్,సూర్యకాంత్,నరసింహఆకాష్ వీరేష్, నితీష్, జంగం శేఖర్ ,అనిల్ రెడ్డి ,మల్లేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష : ఎస్సై మాధవరెడ్డి

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష విధించడం జరిగిందని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. బుధవారం ఎస్ఐ తెలిపిన వివరాలు కల్వకుర్తి పట్టణం పటాన్ వాడికి చెందిన మహమ్మద్ మిరాజ్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడగా కల్వకుర్తి న్యాయమూర్తి ముందు హాజరు పరచడం జరిగిందన్నారు, న్యాయమూర్తి రెండు రోజుల జైలు శిక్షతోపాటు 100 రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై వెల్లడించారు, మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు.

## విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన : నర్వ ఎస్ఐ కుర్మయ్య



**నర్వ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం మధ్యాహ్నం నర్వ మండలంలోని పెద్ద కడుమూర్ గ్రామంలోని పాఠశాలలో జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై నర్వ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కుర్మయ్య మాట్లాడుతూ.విద్యార్థులు చిన్నతనం నుండి రోడ్డు భద్రత నియమాలపై, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. స్కూల్లో చదువుని నెగ్లెట్ చేస్తే జీవితాంతం బాధపడాల్సి ఉంటుందని కావున ఈ సమయంలో బాగా చదివితే ఉన్నత ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. మంచి ఉద్యోగం వస్తే జీవితాంతం సుఖపడతారని తెలిపారు. లేకపోతే జీవితాంతం కష్టపడాల్సి వస్తుందని తెలిపారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ మొదలగు వాటికి దూరంగా ఉండాలని ఎవరైనా ఎలాంటి వేధింపులకు గురిచేసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులు సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని సెల్ఫోన్ వినియోగం తగ్గించుకోవాలని చాలామంది ఇప్పుడు రీల్స్ చేస్తూ సమయాన్ని వృధా చేసుకోవడం జరుగుతుందని సెల్ ఫోన్‌ని కొత్తకొత్త నూతన విషయాలు తెలుసుకోవ డానికి, నాలెడ్జ్ పెంచుకోవడానికి ఉపయోగించుకోవాలి కానీ అనవసరంగా రీల్స్ చూస్తూ, చేస్తూ కాలాని వృధా చేసుకోరాదు అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివేవారు చాలామంది పేద, మధ్యతరగతి విద్యార్థులే ఉంటారు కావున బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్, ఉపాధ్యాయు

## కిక్ బాక్సింగ్‌లో జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను సన్మానించిన బిజెపి నాయకులు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** జనవరి 26%ఁ%27 తేదీ లలో రాష్ట్ర రాజధాని హైదరాబాదు, ఉప్పల్ లో రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో పథకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఈరోజు చిట్యాల గ్రామంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి %ఁ% జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. జనవరి 26%ఁ% 27వ తేదీలలో హైదరాబాద్ నగరం,ఉప్పల్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో గోజూరియో కరాటే %ఁ% కిక్ బాక్సింగ్ అకాడమీ చిట్యాల విద్యార్థులు అండర్ 10,11%ఁ%12 విభాగంలో పోతుల భవ్య శ్రీ (బంగారు పతకం) బర్కం శ్రావ్య శ్రీ (కాంస్య పతకం) అండర్ 13,14%ఁ% 15 విభాగంలో సింగారపు ఝాన్సీ( బంగారు పతకం )పోతుల సిద్ధార్థ (కాంస్య పథకం )సాధించడం జరిగింది. ఫిబ్రవరి నెలలో దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి %ఁ% జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు మాట్లాడుతూ విద్యార్థుల శారీరిక మానసిక వ్యక్తిత్వ వికాసానికి మరియు ఎదుగుదలకు కరాటే,కిక్ బాక్సింగ్ ఆత్మరక్షణ విద్యలు ఎంతగానో దోహదపడతాయని అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు గ్రామీణ స్థాయి విద్యార్థుల ప్రతిభా పాటవాలను ప్రోత్సహించేందుకు ప్రారంభించిన ఫిట్ ఇండియా మరియు ఖేలో ఇండియా స్ఫూర్తితో గోజూరియో కరాటే %ఁ% కిక్ బాక్సింగ్ అకాడమీ తరపున మాస్టర్ వరుణ్ చిట్యాల గ్రామం నుండి బాల బాలికలకు కిక్ బాక్సింగ్ నేర్పించి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో విజేతలుగా నిలిపి వారి తల్లిదండ్రులను మరియు గ్రామ యొక్క కీర్తి ప్రతిష్టలు పెంచుతున్నాడని దీనిని ఇలాగే కొనసాగించి ఉన్నత విద్యతోపాటు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి %ఁ% జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు మండల ఉపాధ్యక్షులు కాటమోని శ్రీనివాస్ గౌడ్ మాజీ మండల కోశాధికారి అమరావాది నరేందర్ శెట్టి బూత్ కమిటీ అధ్యక్షులు క్యాదగిరి ప్రదీప్ కుమార్ శంభుల రమేష్ గుట్టగాడి ఆంజనేయులు నరేష్ కుమార్ గుట్టకాడి రాజు గుట్టకాడి కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలి : జిల్లా ఏఐటీయూసీ



**రేవల్లి మేజర్‌న్యూస్:** ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ లు డిమాండ్ చేశారు. బుధవారం రేవల్లి మండలంలోని సిహెచ్సి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు కార్మికులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు ఆరు నెలల నుంచి వేతనాలు చెల్లించడం లేదని అరకొరక జీతాలతో నెట్టుకొస్తున్న కార్మికుల జీవితాలు అగమ్య గోచరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల యొక్క శ్రమను అటు ప్రభుత్వం ఇటు వెంకటయ్య ఏజెన్సీ దోచుకుంటున్నారని ఆరోపించారు. వారి కనీస వేతనం 18000 ఇవ్వాల్సి ఉండగా, కార్మికుల కు కేవలం 9000 మాత్రమే చేతిల పెట్టి చేతులు దులుపుకుంటు వారిని దోచుకుంటున్నారు అని ఎద్దేవా చేశారు.వాళ్లను పీఎఫ్, ఈఎస్ఐ కట్టింగ్ అంటూ ఏజెన్సీ పేరుతో 4000 రూపాయలు కట్ చేస్తున్నారని. ఈఎస్ఐ కార్మికుల పేరుతో నెంబర్ అలర్ట్ అయినా కూడా ఫోన్ నెంబర్ లింకు మాత్రం ఆంధ్ర వాళ్లకు సంబంధించిన నెంబర్లను పెట్టారని, దీంతో అసలు పని చేస్తున్న కార్మికుల ఈఎస్ఐ నెంబర్లకు ఫోన్ నెంబర్లకు మ్యాచ్ కావడం లేదు అన్నారు. దీంతో ఓటీపీలు ఆంధ్రా వాళ్లకు వెళ్లడంతో ఈఎస్ఐ వైద్యానికి కూడా ఇక్కడ పని చేసే కార్మికులు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని రేవల్లిలో ఆసుపత్రి లో పేషంట్ కేర్ మరియు సెక్యూరిటీ గార్డులను నియమించి. అదనపు పని భారాన్ని తగ్గించాలన్నారు.కార్మికులకు పెండింగ్ లో ఉన్న ఆరు నెలల వేతనాలను తక్షణమే విడుదల చేయాలని, లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిద్దు, జహేరా బేగం, లక్ష్మమ్మ.ఆశాభి. వెంకటమ్మ. ఇందిరమ్మ. లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్తకు సన్మానం - పురాతన దేవాలయాలకు ఉచిత పూజ సామాగ్రి పంపిణీ గొప్ప సంకల్పం



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** గత నాలుగు సంవత్సరాలుగా పురాతన దేవాలయాలకు ఉచితంగా పూజ సామాగ్రిని పంపిణీ చేస్తూ సనాతన ధర్మాన్ని కాపాడుతున్న సామాజిక కార్యకర్త నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు దిడ్డి ప్రవీణ్ కుమార్ ను సన్మానించారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం అమిస్తాపూర్ గ్రామంలో శ్రీ దత్త గురు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ దత్త గురు రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమం చేపట్టారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లానే కాకుండా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రలో సైతం తెలుగువారు నివాసముండే పురాతన దేవాలయాల్లో ప్రతిరోజు నిత్య పూజలు నిర్వహించేందుకు ఉచితంగా ధూప, దీప నైవేద్యాలని పంపిణీ చేయడం గొప్ప సంకల్పమని ఈ సందర్భంగా వారు తెలిపారు. సనాతన ధర్మాన్ని కాపాడుతున్న సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్ ని ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. సనాతన ధర్మాన్ని కాపాడడంపై హర్షం వ్యక్తం చేసిన పురోహితులు, ఆలయ కమిటీ సభ్యులు ఈ ఉచిత ధూప దీప నైవేద్యం పంపిణీ కార్యక్రమం నిరంతరం కొనసాగించాలని ప్రవీణ్ ని కోరారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ పూజా సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తానని తెలిపారు. దేవాలయాల్లో ప్రతిరోజు నిత్య పూజలు కొనసాగించలన్న నేపథ్యంలో పురాతన దేవాలయాలకు ఉచితంగా ధూప, దీప నైవేద్యాలని పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో కందనం, జమ్మి మొక్కలను ప్రవీణ్ నాటారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు వీరన్న, సహదేవ్, ఆగిరి వెంకటేష్ యాదయ్య, కృష్ణారెడ్డి, అశోక్, పూజరి తదితరులు పాల్గొన్నారు

## ముగ్గురు ఆకతాయి వ్యక్తులపై కేసు నమోదు

**అలంపూర్ మేజర్ న్యూస్ :** ముగ్గురు ఆకతాయి వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఆలంపూర్ ఎస్సై వెంకట్ స్వామి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, అలంపూర్ మండలం కు చెందిన ఒక గృహిని ఇప్పుడు ఆకతాయి వ్యక్తులు వేధిస్తున్నారు అని సిటీంకు అందిన సమాచారం మేరకు సీ టీం బృందం అలంపూర్లో బుధవారం ముగ్గురు ఆకతాయి వ్యక్తులపై నిఘవుంచి రెడ్డి హ్యాండ్ గా పట్టుకొని అలంపూర్ పోలీస్ స్టేషన్కు అప్పజెప్పడం జరిగిందని ఎస్సై తెలిపారు. గృహిణి పై వేధిస్తున్న ముగ్గురు ఆకతాయి వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ అన్నారు. మహిళపై ఆకతాయి వ్యక్తులు వేధించిన వ్యక్తులపై జోగులాంబ గద్వాల జిల్లా సిటీ పోలీసులు పట్టుకొని మహిళలకు రక్షణ కల్పించడంలో మేము ముందు ఉంటామని ఈసందర్భంగా వారికి అలంపూర్ మండల మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉప్పల ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పంజుగుల గ్రామానికి చెందిన పెరుమాళ్ళ ఆంజనేయులు అనారో గ్యంతో మృతిచెందారు. బుధవారం విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ 3వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు, కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్,ఇప్ప సాయిబాబు, సత్యం,కృష్ణయ్య ,పాలేపు రాజేష్ , నాగరాజు,శ్రీను తదితరులు ఉన్నారు.

## ఉప్పలపహాడ్‌లో మండల స్థాయిరెయిన్బోకాంపిటీషన్స్



**వంగూరు మేజర్‌న్యూస్.** మండల విద్యాశాఖా ఆధ్వర్యంలో మండల స్థాయి రెయిన్బో కాంపిటీషన్స్ విద్యార్థులచే నేడు ఉప్పలపహాడ్ గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జి మండల విద్యాధికారి మురళీ మోహనాచార్య తెలిపారు. మండలలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల నుండి మూడవ తరగతి నుండి 8 వ తరగతి విద్యార్థులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇందులో తెలుగు ఆంగ్లము లేఖనము పఠనము పోటీలునిర్వహించబడతాయని అన్నారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు మండల అధికారులు పాల్గొననున్నట్లు తెలిపారు.

## మాదక ద్రవ్యాల పై అవగాహన



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజం ్న్యూస్:** జిల్లా వికలాంగుల, వయో వృద్ధుల మరియు ట్రాంజెండర్స్ డిపా ర్ట్మెంట్ ఆధ్వర్యంలో పెద్ద జట్రం గ్రామం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వాలంటీర్లు లక్ష్మీకాంత్, సంధ్య మాట్లాడుతూ గంజాయి వాడటం వల్ల కలిగే నష్టాల గురించి ఆరోగ్య సమస్యల గురించి మరియు మత్తు పదార్థాలు తీసుకుంటే జీవితాలు నాశనం అవుతాయని, డ్రగ్స్ కి దూరంగా ఉండాలని అన్నారు. చెడు అలవాట్లకు దూ రంగా ఉంటూ, మంచిగా చదివి మంచి స్థాయిలో ఉండాలని, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీస్కొనిరావలని కోరారు.. ఈ కార్యక్రమంలో నష ముక్త్ భారత్ అభియాన్ వాలంటీర్లు సంధ్య మరియు లక్ష్మీకాంత్, స్కూల్ ఉపాధ్యాయులు రఘువీర్ వెంకట్రాములు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే(143) అధ్యక్షులుగా ప్రవీణ్



**ఆత్మకూర్,మేజర్ న్యూస్:** టీయూడబ్ల్యూజే (143) ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ఉమ్మడి ఆత్మకూర్ మండల అధ్యక్షులుగా సి. ప్రవీణ్ కుమార్ (సూపర్ టీవీ జిల్లా స్టాపర్ ) ఎంపికయ్యారు. బుధవారం ఆత్మకూర్ ఆర్ అండ్‌బి అతిథి గృహంలో టీయూడబ్ల్యూజే 143 ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గం ఎంపిక చేశారు. ప్రధాన కార్యదర్శిగా అజయ్ కుమార్( వాస్తవాలుటీవీ, దినపత్రిక) , ఉపాధ్యక్షులుగా సురేష్( చోటా న్యూస్ ), చందు గౌడ్( అమ్మ న్యూస్), జనార్ధన్( ఏ బి న్యూస్ ), మాసన్న( గవాక్షం), సహాయ కార్యదర్శులుగా కిషోర్( ఆర్ టి ఐ తెలుగు దినపత్రిక ), రంగనాథ్( నేటి విశ్వం), మల్లేష్ గౌడ్( వి5 న్యూస్), కరుణాకర్( వాస్తవాలు), కోశాధికారులుగా జిందె మురళీకృష్ణ( టీ మీడియా), ఎ.లక్ష్మణ్( తీన్మార్ దినపత్రిక), ప్రతాప్ రెడ్డి( ఆంధ్ర భీమ్), కార్యవర్గ సభ్యులుగా బాలస్వామి, మహమూద్, ప్రసాద్, చంద్రశేఖర్ చారి, రవి, శ్రీకాంత్, విజయ్, రంజిత్ లు ఎన్నికయ్యారు. కాగా నూతన కార్యవర్గాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, రహమతుల్లా, నల్గొండ శ్రీనివాసులు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవి కుమార్ యాదవ్, పిన్నంచర్ల మాసన్న, సిపిఐ నేతలు రాబర్ట్, మోష, సిపిఎం నేత రాజు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేత ప్రసాద్ లు అభినందించారు.

## మీ సహకారం మరువలేనిది : మాజీ కౌన్సిలర్ బండి రాజేశ్వరి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పట్టణంలోని 15వ వార్డు అభివృద్ధికై సహాయ సహకారాలు అందించిన ప్రజలకు,సంబంధిత అధికారులకు మాజీ కౌన్సిలర్ బండి రాజేశ్వరి శివరాంరెడ్డి లు కృతజ్ఞతలు తెలిపారు. మీ సహకారం మరువలే నిద నీ అన్నారు. వార్డు అభివృద్ధికై సహాయ సహకారాలు అందించిన మున్సిపల్ సిబ్బందికి వార్డు అధికారికి అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు ఆర్పీలకు బుధ వారం ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికలలో అఖం డమైన మెజారిటీతో గెలిపిం చిన 15వ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అధి కారం ఉన్న లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ వంతుసహకారం అందిస్తా మన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ కోనంగే రి హనుమంతు మాజీ చైర్మన్ సరాఫ్ నాగరాజ్ జయప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యువనయకుడు కోణంగేరి జనార్ధన్ వార్డు ప్రజలుతదితరులు పాల్గొన్నారు

## పిడిఎస్‌యూ సభలను జయప్రదం చేయండి



**కోస్గి మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 4 ,5 తేదీలలో భద్రాచలంలో జరుగనున్న పిడిఎస్ యు తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సభలను జయప్రదం చేయాలని పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ తెలిపారు. బుధవారం కోస్గి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణలో పి.డి.ఎస్.యు రాష్ట్ర కౌన్సిల్ వాల్ పోస్టర్ విడుదల చేశారు అనంతరం మాట్లాడుతూ భద్రాచలంలో జరగనున్న కౌన్సిల్ సమావేశాలలో విద్యార్థి సంఘం నాయకులు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్, ఉపాధ్యక్షుడు గౌస్,జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, నాయకులు నవీన్, కవిత, నరేష్, అనిల్ తోపాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు నర్వ మండలంలో ఎమ్మెల్యే పర్యటన



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో నేడు మధ్యాహ్నం 1:30 నిమిషాలకు నర్వ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దగ్గర మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి చేతుల మీదుగా కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం ఉంటుంది. మరియు మధ్యానం 2:00 గంటలకు నర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సొంత నిదులతో మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నంత ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలలో చదివే 10వ తరగతి విద్యార్థులకు సులభంగా అర్థంచేసుకునే విదంగా, 2%ణ,3ణ%, యానిమేషన్, క్యూర్ కోడ్ తో కూడిన స్టడీ మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమం ఉంటుంది. కావున మండలంలోని, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టి, బిసి మైనారిటీ, మహిళ, కిసాన్,యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, విభాగాల అద్యక్షులు, కార్యదర్శులు,అన్ని గ్రామాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు సకాలంలో హాజరుకావాలని, కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ కోరారు.

## ఎల్కూర్ పెద్దమ్మ తల్లి దేవర్లకు సరితను ఆహ్వానించిన ఎల్కూర్ గ్రామస్థులు



**మల్దకల్ మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం మల్ద కల్ మండల పరిధిలోని ఎల్కూర్ గ్రామంలో వచ్చే నెల జరిగే పెద్దమ్మ తల్లి దేవర సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితమ్మ ను మర్యాద పూర్వకంగా కలిసి ఎల్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి.నర్సింహులు, తిమ్మప్ప గ్రామస్థులతో కలిసి ఆహ్వానించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం శేఖరయ్య,బంగీ దుబ్బన్న,తెలుగు బుచ్చన్న,దేవర్ల చిన్న తిమ్మన్న,ర్యాలంపాటి నాగన్న తదితరులు ఉన్నారు.

## సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి - హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య



**లింగాల, మేజర్ న్యూస్:** సురక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య అన్నారు. బుధవారం లింగాలలో రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనానికి సంబంధించిన అన్ని ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలను వారించవచ్చునని అన్నారు. చాలామంది ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించని కారణంగా రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడుతున్నారని వాపోయారు. రోడ్డు నిబంధనలు పాటించకుండా వాహనాలను నడిపే వారికి శాఖ పరంగా చర్యలతో పాటు జరిమానా విధించబడుతుందని అన్నారు. హెల్మెట్ ధరించడం తో కలిగే ప్రయోజనాలను వివరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సహదేవ్ పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు : ఎస్ఐ శంషోద్దీన్



**చారకొండ, మేజర్‌న్యూస్:** వాహ నదారులు రోడ్డు నిబంధనలను అతిక్రమిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకొంటామని ఎస్ఐ శంషోద్దీన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారిపై రోడ్డు నిబంధనలపై పోలీసులు వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ. శంషోద్దీన్ మాట్లాడుతూ వాహనదారులు తమ వెంట వాహనానికి సంబంధించిన పత్రాలు ఆర్ సి, లైసెన్స్, ఇన్సూరెన్సూ తదితర పత్రాలు ఉండాలని అన్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ తప్పనిసరిగా దరించాలని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకొంటాయని అన్నారు. పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను తరలించొద్దని ఎస్సై షంషోద్దీన్ అన్నారు. హెడ్ కానిస్టేబుల్ తిరుమల్ రావు, కానిస్టేబుళ్లు ఏడుకొండలురెడ్డి, జంగయ్య పాల్గొన్నారు.

## బుద్ధారం గండి ఆంజనేయస్వామి దేవాలయంలో అమావాస్య పూజలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ని బుద్ధారం గండి శ్రీ శ్రీ గండి ఆంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం నాడు అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం అభిషేకము భజన బృందాలచే భజన కార్యక్రమాలు స్వామివారికి పల్లకి సేవ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అన్నదాన కార్యక్రమం బిజినపల్లి మండలం అల్లిపురం గ్రామస్తుడు ప్రకాష్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు అదేవిధంగా మండల కేంద్రంలోని చంద్ర గుండము మఠం లో ప్రత్యేక పూజలు చేశారు స్వామివారికిఅభిషేకము అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పూజారులు విశ్వనాథం మల్లికార్జున్ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు బుద్ధారం గండి దేవాలయ చైర్మన్ పెంటారావు మాజీ చైర్మన లు అచ్యుత రామారావు జాంప్ల నాయక్ కమిటీ సభ్యులు మధు తిరుపతయ్య డిసిసిబి వైస్ చైర్మన్ హర్యానాయక్ రవి జూనియర్ అసిస్టెంట్ నగేష్ తదితరులు ఉన్నారు

## అలంపూర్‌లో కొలువుదీరిన లింగమయ్య



**అలంపూర్ మేజర్ న్యూస్ :** పాల గుడ్రపాలిక కేంద్రంలో బుధవారం రోజు తొమ్మిదవ వార్డులోని లింగమయ్యను ఆవిష్కరించారు. న్యూ ప్లక్స్ కాలనీలో వేలాది మందిలో పాల్గొన్న భక్తులు ఆంజనేయస్వామి దేవాలయంలో లింగమయ్యను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని ఆ కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. లింగమయ్య విగ్రహం నూతన విగ్రహం ఏర్పాటు చేయడం తో కాలనీలో సంబరాలను ఎంతో అందంగా వైభవంగా భక్తులు నిర్వహించుకున్నారు. ఎనిమిదో వాడు తొమ్మిదవ వార్డు కాలనీకి చెందిన భక్తులు పెద్ద సంఖ్యల పాల్గొని నూతనంగా ఏర్పాటు చేసిన లింగమయ్య విగ్రహంకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదప్రజల సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బుధవారం మల్దకల్ మండలా వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదా రులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 15 మందికి ,ఐదు లక్షల 47,000 చెక్కులను ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, సత్య రెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ విష్ణు, మాజీ కౌన్సిలర్ శ్రీను, సుదర్శన్, సుధాకర్, నాయకులు తూం కృష్ణ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు నర్సింహులు, చంద్రశేఖర్, మోబిన్ రామాంజనేయులు, నాగేంద్ర యాదవ్, ప్రభాకర్, మహేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం అందించాలి - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. బుధవారం పట్టణంలోని మహబూబ్నగర్ రోడ్డులో ఉన్న మైనార్టీ బాలికల కళాశాలను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలను పరిశీలించి పలు సూచనలు చేశారు, విద్యార్థులు ఉంటున్న వసతి గృహాన్ని, వంటశాలను కలియ తిరుగుతూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు, విద్యార్థులతో కలిసి కమిషనర్ సంపత్తి భోజనం చేశారు, విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ, పుర సిబ్బంది ఉన్నారు.

## 9తిమ్మాయపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జడ్చర్ల శాసనసభ్యులు జనం పల్లి అనిరుద్ రెడ్డి,జిల్లా మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి ల ఆదేశానుసారం మండల పరిధిలోని తిమ్మాయపల్లి గ్రామంలో బుధవారం సిసి రోడ్డు పనులు పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ కార్యక్రమంలో తాజా మాజీ గ్రామ సర్పంచ్ సి.యాదమ్మ రాములు యాదవ్, మండల సేవాదళ్ అధ్యక్షులు శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ యువజన మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వి.శ్రీనివాసులు,కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కేశవులు,గ్రామ పెద్దలు వి.శ్రీనివాసులు, పి.మల్లేష్, ఏం.రమేష్, ఎం.అంజి, ఎం.రవి, ఎం.రమేష్, ఏ.రమేష్, బి.రామస్వామి, ఎం.యాదయ్య ,ఎం.వెంకటేష్, సత్యమ్మ పాల్గొన్నారు.

**SVS హాస్పిటల్ మహబూబ్‌నగర్**

**ఉచిత వైద్య శిబిరం – Free Health Camp**

29-01-2025 (బుధవారం) నుండి 03-02-2025 (సోమవారం) వరకు

అడ్మిట్ అయిన పేషెంట్లకు, సాధారణ వైద్య పరీక్షలు ఉచితంగా చేయబడును.

Gen. Medicine - బీపి, మధు మేహం (డయాబెటిస్), పక్ష వాతము, నిరంతర జ్వరం వంటి వ్యాధులకు రోగ నిర్ధారణ పరీక్షలు, చికిత్సలు.

Gen. Surgery - అపెండిక్స్, థైరాయిడ్, వరిబీజము, ఫైల్స్, పిత్తాశయంలో రాళ్ళు, హెర్నియా, రోగ నిర్ధారణ పరీక్షలు, శస్త్ర చికిత్సలు.

OBG - గర్భసంచి ఆపరేషన్, రొమ్ముపై గడ్డలు, రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ, సాధారణ కాన్పులు, ఇతర స్త్రీ సంబంధిత వ్యాధులకు పరీక్షలు, శస్త్ర చికిత్సలు.

Orthopedics - విరిగిన ఎముకల శస్త్ర చికిత్సలకు ఉచిత వైద్య పరీక్షలతో ఆపరేషన్లు.

Pediatrics - చిన్న పిల్లల మెదడు, గుండె, నరాలు, కిడ్నీ, కంటి (Ophtal) ముక్కు, చెవి, గొంతు (ENT), ఎముకల రోగ నిర్ధారణ పరీక్షలతో వైద్యం.

Pulmonology - ఆస్తమా, దగ్గు, దమ్ము, అయాసము, నిమోనియా, బీడీ/సిగరెట్, పొగాకు తో కలిగే దీర్ఘ కాలిక ఊపిరితిత్తుల జబ్బులకు రోగ నిర్ధారణ పరీక్షలతో వైద్యం.

Psychiatry - ఫిట్స్, మూర్ఛరోగం, దీర్ఘకాలికమైన తల, నరాల బలహీనత, కల్లు, సారా, ధూమపానం అలవాటు మానలేక పోవడము వంటి సమస్యలకు నిర్ధారణ పరీక్షలతో వైద్యం.

Dermatology - దీర్ఘ కాలిక చర్మ సంబంధిత వ్యాధులకు, ఉచిత వైద్య చికిత్సలు.

గమనిక : అన్ని రకాల వైద్య మరియు శస్త్ర చికిత్సలకు మందులు పేషెంట్లే భరించవలెను. శస్త్ర చికిత్సలలో 50% రాయితీ ఇవ్వబడును. ఆరోగ్యశ్రీ వర్తించే చికిత్సలకు, మందులు, శస్త్ర చికిత్సలు ఉచితం.

వివరాలకు : 6303444232, 7893888529 మొబైల్ పై సంప్రదించగలరు.

మెడికల్ సూపరింటెండెంట్ హాస్పిటల్, మహబూబ్‌నగర్

## జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ






**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా ఎస్.పి డి.జానకి ఆధ్వర్యంలో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో 200 మంది పోలీసు సిబ్బందితో బైక్ లతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, ముఖ్యఅతిథిగా డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఇందిరా దేవి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. మొదటగా ట్రాఫిక్ నిబంధనలు కలిగిన పోస్టర్లను ఆవిష్కరించారు అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టర్ రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరం నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్లనే ప్రమాదాలు సంభవిస్తున్నాయి అందరూ హెల్మెట్, సీటుబెల్ట్ ధరించడం అలవాటు చేసుకోవాలి అని సూచించారు. అనంతరం జిల్లా డిఎల్ఎస్ఎ సెక్రటరీ ఇందిరా దేవి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రజలు అధికార యంత్రాంగం కలిసి పనిచేయాలి. ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చు అని పేర్కొన్నారు. జిల్లా ఎస్.పి డి. జానకి మాట్లాడుతూ ఈ బైక్ ర్యాలీ యువతకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం రోడ్ భద్రత యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం లక్ష్యంగా నిర్వహించబడి నట్లు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం అనివార్యం ప్రమాదాలను నివారించేందుకు, బాధ్యతాయుతమైన రైడింగ్ అలవర్చుకోవాలి. సురక్షిత ప్రయాణం మన కుటుంబానికి, సమాజానికి మేలు కలిగించే అంశం. మీరు అందరూ సురక్షితంగా, నియమాలను పాటిస్తూ ప్రయాణించాలని ఆకాంక్షించారు. ఈ ర్యాలీ క్లాక్ టవర్, అశోక్ థియేటర్ ఎక్స్ రోడ్, న్యూ బస్టాండ్, న్యూ టౌన్, మెట్టుగడ్డ నుండి %ఖ% టర్న్ తీసుకొని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు సాగింది. ఈ బైక్ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పోలీసులు పాల్గొని, ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమములో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్పి రాములు, ట్రాన్స్పోర్ట్ జాయింట్ కమిషనర్ ఎం.కిషన్, ట్రాఫిక్ డి.ఎస్.పి సుదర్శన్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఉమెన్ పి.ఎస్ ఇన్స్పెక్టర్, శ్రీనివాసులు, ఎం.వి.ఐ/డి.టి.ఒ, రఘు కుమార్, ఆర్.ఐ లు కృష్ణయ్య, రవి ఇతర పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి – ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్** రోడ్డు భద్రత నియమాలు పాటించాలని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం స్థానిక రామ్ లీలా మైదానంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రయాణికులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ వాహనదారులు బయటికి వెళ్లేటప్పుడు కుటుంబ సభ్యులు తమకోసం వేయికళ్లతో ఇంటి దగ్గర ఎదురు చూస్తున్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అధిక వేగంతోనే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి, ప్రాణ నష్టం జరుగుతున్నాయని పేర్కొన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలను ఇవ్వద్దని, లైసెన్సులు లేకుండా వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆర్టిఏ అధికారులు, రాజకీయ నాయకుల, తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం నాడు అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్. ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని తాగునీటి సమస్య, టాయిలెట్స్ పరిశుభ్రత,ఆహార పదార్థాల సామాగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాలను, సామాగ్రిని స్టాక్ రిజిస్టర్ ను, ఫుడ్ క్వాలిటీ రిజిస్టర్ ను, తనిఖీ చేశారు. అలాగే కిచెన్ రూమ్, డైనింగ్ హాల్ ,క్లాస్ రూమ్స్ ,టాయిలెట్స్, స్టాఫ్ రిజిస్టర్, త్రాగునీటి పరిశుభ్రత పరిసరాలను పరిశీలించారు. అదేవిధంగా స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, ప్రతి విద్యార్థిని విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి, వాటిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని, ఆహారం వన్డే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. అనంతరం కోయిల్ సాగర్ ను సందర్శించి, అక్కడున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఆర్ఐ శరత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, కోయిల్ సాగర్ మాజీ సర్పంచ్ వెంకటేష్, చందు గౌడ్, కోయిల్ సాగర్ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారికి వ్యాధినిరోధక టీకాలు వేయించాలి : ఇమ్యునైజేషన్ అధికారిని డాక్టర్ పరిమళ



**గోపాలపేట మేజర్‌న్యూస్:** ప్రతి చిన్నారికి వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయించి భవిష్యత్తులో వచ్చే అంటూ వ్యాధుల నుండి కాపాడుకోవాలని ఇమ్యునైజేష న్ అధికారిని డాక్టర్ పరిమళ సూచించారు బుధవారం గోపాలపేట పిహెచ్సి పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలను ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాలను సందర్శించారు ఆమె మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలతో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని క్రమము తప్పకుండా ఇమ్మైజేషన్ షెడ్యూల్ ప్రకారం వాక్సినేషన్ వేయాలని సిబ్బందికి ఆదేశించారు చిన్నారుల వ్యాధి నిరోధక టీకాల రికార్డులను పరిశీలించారు చిన్నారులకు టిబి వ్యాధి నివారణకు బీసీజీ పోలియో నివారణ కు ఓపివి ఐపివి కామెర్లకు హెపటైటిస్ బి నిమోనియాకు %జూవత్ఖు% టీకా తట్టు రూబెల్ల వ్యాధికి%ఎతీ% అందత్వ నివారణకు విటమిన్ ఏ అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలలో ఇస్తున్నారని చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని డాక్టర్ కృష్ణ కుమారి డాక్టర్ చాంద్ పాషా జిల్లా కోఆర్డినేటర్ జాల చంద్రయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సిద్ధ గౌడ్ సిబ్బంది డాక్య సుచిత్ర నాగమణి కౌసల్య చిన్నారుల తల్లిదండ్రులు ఉన్నారు

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :**
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్, రాజాపూర్

**గద్వాల జిల్లా :**
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్

**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

**నాగర్‌కర్నూల్ జిల్లా :**
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757